# India-EU consultations on disarmament and non-proliferation

November 23, 2020

# నిరాయుధీకరణ మరియు వ్యాప్తి నివారణ (నాన్-ప్రొలిఫరేషన్)పై భారత్-ఈయూ సంప్రదింపులు

నవంబర్ 23, 2020

నిరాయుధీకరణ మరియు వ్యాప్తి నివారణ (నాన్-ప్రొలిఫరేషన్)పై భారత్-యూరోపియన్ యూనియన్ (ఈయూ) మధ్య ఆరో విడత సంప్రదింపులు 23 నవంబర్ 2020న వర్చువల్ పద్ధతిలో జరిగాయి. ఈ సంప్రదింపుల్లో అణు, రసాయన, జీవసంబంధ నిరాయుధీకరణ మరియు నాన్-ప్రొలిఫరేషన్, సాంప్రదాయ ఆయుధాలు, అంతరిక్ష భద్రత అంశాలు, ఎగుమతి నియంత్రణలు, వ్యూహాత్మక స్థిరత్వ వాతావరణం మరియు పరస్పర ప్రయోజనం కలిగిన ఇతర పరిణామాలకు సంబంధించిన అంశాల్లో చోటు చేసుకుంటున్న సంఘటనలపై అభిప్రాయాలను పంచుకున్నారు. పరస్పరం అవగాహనను పెంపొందించుకోవడం అలాగే అంతర్జాతీయ భద్రతాపరమైన అంశాల్లో భారత్ మరియు ఈయూ మధ్య సంబంధాల పెంపు ఈ సంప్రదింపుల ప్రధాన లక్ష్యం. భారత్‌తో కీలక వ్యూహాత్మక భాగస్వామిగా ఉన్న ఈయూతో విస్తృత సంప్రదింపుల రూపకల్పనలో భాగంగా ఇవి జరిగాయి.

**న్యూఢిల్లీ**
**నవంబర్ 23, 2020**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.